RNI-TELTEL/2017/72695

శుభ

# తెలంగాణ

20 జూన్ 2023

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :105

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెలంగాణ ఉద్యోగులకు గుడ్ న్యూస్, 2.73 శాతం డీఏ మంజూరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఒక డీఏను విడుదల చేసింది. డీఏను విడుదల చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఉద్యోగుల మూల వేతనం, పెన్షన్‌పై 2.73 శాతం డీఏ పెరగనుంది. ఉద్యోగుల డీఏను పెంచుతూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ నెల నుండి డీఏను పెంచింది. పెంచిన డీఏ 2022 జనవరి నుంచి అమలు కానుంది.తాజా పెరుగుదలతో 7.28లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి కలుగనుంది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డీఏ మంజూరు చేసినట్లు హరీశ్ రావు తెలిపారు. డీఏ పెంపుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.974.16 కోట్ల అదనపు భారం పడుతుంది. నెలకు రూ.81.18 కోట్ల భారం పడుతుంది. పెంచిన డీఏ ప్రకారం రూ.1380 కోట్ల ఎరియర్స్ చెల్లించనున్నట్లు మంత్రి తెలిపారు.

## పాదయాత్ర అంటే పాదాల మీద నడిచే యాత్ర

గాంధీభవన్ లో మీడియా సమావేశంలో వ్యంగ్యం

షర్మిల మాటలను యథాతథంగా పలికిన రేవంత్ రెడ్డి

గతంలో పాదయాత్రకు వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల కొత్త నిర్వచనం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పాదయాత్ర అంటే పాదాల మీద నడిచే యాత్ర అంటూ వైఎస్ ఆర్ టీపీ చీఫ్ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు ఎంత వైరల్ గా మారాయో తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చీఫ్ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో ఇప్పటికీ దీనిపై చాలామంది జోక్స్ వేస్తున్నారు. తాజాగా దీనిపై రేవంత్ రెడ్డి స్పందించారు. గాంధీభవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫన్నీగా కౌంటర్ ఇచ్చారు. షర్మిల వ్యాఖ్యలను అదేవిధంగా పలుకుతూ చుట్టూ ఉన్నవారిని నవ్వించారు. గాంధీభవన్ లో ఇటీవల నిర్వహించిన సమావేశానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాజరుకాలేదని

వివరాలు 2లో..

## బక్రీద్‌కు ఆవులు, దూడలను కోస్తే ఊరుకోం

ప్రభుత్వానికి ఎమ్మెల్యే రాజా సింగ్ హెచ్చరిక

- డీజీపీకి లేఖ రాసిన బీజేపీ బహిష్కృత నేత
- సుప్రీం ఆదేశాల ప్రకారం ఆవులు, దూడలను కోయరాదని వెల్లడి
- ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే తమ బృందాలు రంగంలోకి దిగుతాయన్న రాజా సింగ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ బహిష్కృత నేత రాజా సింగ్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలను కోస్తే ఊరుకోబోమన్నారు. సుప్రీం ఆదేశాల ప్రకారం

వివరాలు 2లో..

## భారత విమానయాన చరిత్రలో ఇండిగో అతిపెద్ద డీల్

ఇండిగో 500 విమానాల కొనుగోలుకు నిర్ణయం

ఇప్పటి వరకు 470 విమానాలతో ఎయిరిండియా డీల్ పెద్దది

ఇండిగో తాజా నిర్ణయంతో అతిపెద్ద డీల్ గా రికార్డ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారత ఏవియేషన్ చరిత్రలో భారీ డీల్. దేశీయ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో 500 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎయిర్ బస్ నుండి నేరో బాడీ విమానాల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. టాటాకు చెందిన ఎయిరిండియా సంస్థ ఎయిర్ బస్, బోయింగ్ నుండి 470 విమానాల ఆర్డర్ దేశ

వివరాలు 2లో..

## వివేకా హత్య కేసు: అవినాశ్ రెడ్డికి సుప్రీం నోటీసులు

అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలంటూ గతంలో సునీతారెడ్డి పిటిషన్

ఇవాళ విచారణ జరిపిన సుప్రీంకోర్టు

పిటిషన్ పై సమాధానమివ్వాలని అవినాశ్ తో పాటు సీబీఐకి నోటీసులు

జులై 3వ తేదీకి కేసు వాయిదా

తదుపరి విచారణ కోసం సీజేఐ బెంచ్ ముందు లిస్ట్ చేసిన ధర్మాసనం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలంటూ

వివరాలు 2లో..

## ప్రపంచంలోని అలాంటి అరుదైన ప్రదేశాల్లో తెలంగాణ ఒకటి



మౌలిక సదుపాయాలతో పాటు పచ్చదనం కూడా అభివృద్ధి చెందుతుందన్న ఆర్థిక శాఖ మంత్రి

రాష్ట్రంలో గ్రీన్ కవర్ 7.7 శాతం పెరిగిందని వెల్లడి

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు హరిత ఉత్సవం నిర్వహిస్తున్న ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఈనెల 26 నుంచి రైతుబంధు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ సర్కార్ రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెల 26 నుంచి రైతు బంధు నిధులు విడుదల చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. వానాకాలం పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. రాష్ట్ర రైతాంగానికి ఎప్పటిలాగే నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని.. అందుకు చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖామంత్రి హరీష్ రావును అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావును సీఎం కేసీఆర్ ఆదేశించారు. మరోవైపు త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్

వివరాలు 2లో..



# ‘తెలంగాణ కొంచెం పచ్చవడ్డది’

## హరితోత్సవంలో సీఎం కేసీఆర్

తుమ్మలూరులో హరితహారం 9వ విడతను ప్రారంభించిన ముఖ్యమంత్రి

హరితహారం అంటే కాంగ్రెస్ నాయకులు నవ్వారన్న కేసీఆర్

తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని వెల్లడి

గ్రామ సర్పంచులను ప్రత్యేకంగా అభినందించిన సీఎం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హరితహారం కార్యక్రమం మొదలుపెట్టినప్పు డు కాంగ్రెస్ నేతలు శాసన సభలో నవ్వుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కానీ ఇప్పుడు తెలంగాణ పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయని వివరించారు. పట్టుబట్టి ప్రారంభించిన హరితహారంతో ఇప్పుడు తెలంగాణ కొద్దిగా పచ్చబడిందని చెప్పారు. తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని నివేదికలు వెల్లడిస్తున్నాయని వివరించారు. ఈ క్రెడిట్ రాష్ట్రంలోని సర్పంచులకే మొదట చెందుతుందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..


## బ్రిటన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది కాల్చివేత



- కాల్పుల్లో ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ అధినేత హర్‌దీప్ సింగ్ నిజ్జార్ మృతి
- నిజ్జార్‌ను గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించిన భారత్
- పంజాబ్‌లో ఓ హిందూ పూజారీ హత్యకు కుట్రపన్నిన నిజ్జార్
- అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల రివార్డు ప్రకటించిన ఎన్ఐఏ

వివరాలు 2లో..

## రేపటి నుంచి రుతు పవనాలు 25 నుంచి వర్షాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్రానికి గుడ్ న్యూస్ చెప్పింది వాతావరణ శాఖ. మరో రెం డు మూడు రోజుల్లో రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. జూన్ 21 తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశి స్తాయని పేర్కొంది. జూన్ 25 నుండి రాష్ట్రవ్యాప్తంగా స్వల్ప వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. రైతులు జూన్ 25 తేదీ తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభించుకోవచ్చని సూచించింది.

వివరాలు 2లో..

## అవే లేకపోతే నేను చచ్చిపోయే వాడిని



- ఆధునిక ఔషధాలు కలిగి ఉండడం మన అదృష్టమన్న మస్క్
- క్లోరోక్విన్, డాక్సీసైక్లిన్ లేకపోతే మలేరియాతో చనిపోయే వాడినని వెల్లడి
- ఔషధాల పనితీరును ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉండాలని వ్యాఖ్య

వివరాలు 2లో..

# మళ్లీ మనమే గెలుస్తాం.. అందులో డౌటే లేదు

- మొదటి పేజి తరువాయి
ఒక పద్ధతిలో వచ్చే టర్మ్‌లో ఇవన్నీ సాధ్యం చేసుకుందామని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

**20 వరకు ఫారెస్ట్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం..**

ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు చాలా కష్టపడి మన కోసం అడవులను పెంచుతున్నారు అని కేసీఆర్ తెలిపారు. కానీ దుర్మార్గులు ఒక ఫారెస్టు అధికారిని దారుణంగా చంపేశారు. ఆ ఫారెస్టు అధికారి భార్యకు డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం కల్పించి, నియామక పత్రాన్ని అందజేశాం. కొంత డబ్బులు కూడా సాయం చేశాం. మనిషిని అయితే తేలేం. కానీ వారికి ఉద్యోగం కూడా ఇవ్వడం జరిగింది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు హామీ ఇస్తున్నాను. మీ మీద దాడులు జరగకుండా ఉండేందుకు పోలీసు స్టేషన్ల మాదిరిగా ఫారెస్టు స్టేషన్లను ఏర్పాటు చేస్తాం. ఒక 20 వరకు స్టేషన్లు అవసరం అవుతాయన్నారు. వాటిని వెంటనే మంజూరు చేద్దాం. ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌ను పటిష్టం చేద్దాం. తెలంగాణలో భారీగా ఫల వృక్షాలు పెంచాలి అని కేసీఆర్ సూచించారు.

**ఫల వృక్షాల పంపిణీకి రూ. 100 కోట్ల బడ్జెట్..!**

హరితహారంలో అనేక అద్భుతాలు జరిగాయన్నారు కేసీఆర్. తెలంగాణలో.. ప్రతి గ్రామంలో నర్సరీ, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసుకున్నాం. అర్బన్ పార్కులు కూడా రూపుదిద్దుకున్నాయి. ఈ విజయం మనందరి విజయం. ప్రజలకు అవసరమైన పండ్ల మొక్కలను పంచేందుకు ఒక వంద కోట్ల బడ్జెట్ అయినా పెట్టి ఫల వృక్షాలను పంచాలని నిర్ణయించాం అని కేసీఆర్ తెలిపారు.

**అందరినీ ఆదుకుంటున్నాం..**

రాష్ట్రంలో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. దివ్యాంగులను మానవత్వంతో ఆదుకుంటున్నాం. వారికి పెన్షన్లు పెంచాం. ప్రతి ఒక్కరికి అవసరమయ్యే పథకాలు పెట్టుకున్నాం. కులానికో, మతానికో, జాతికో సంబంధించి పథకాలను అమలు చేయడం లేదు. ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా అందరినీ ఆదుకుంటున్నాం. తలసరి విద్యుత్ వినియోగంలో, తలసరి ఆదాయంలో, ధాన్యపు రాశులు పండించడంలో అలా అన్నింటిలో నంబర్ వన్‌గా ఉన్నాం అని కేసీఆర్ తెలిపారు.

# ప్రపంచంలోని అలాంటి అరుదైన ప్రదేశాల్లో తెలంగాణ ఒకటి

అన్నిరకాల మౌలిక సదుపాయాలతో పాటు పచ్చదనం కూడా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలోని అరుదైన ప్రదేశాల్లో తెలంగాణ ఒకటని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. అందుకు రాష్ట్రంలో 7.7 శాతం పెరిగిన గ్రీన్ కవర్ నిదర్శనం అన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశ పెట్టిన హరితహారం ప్రోగ్రాం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఈ రోజు హరిత ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏర్పాటు తర్వాత పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితాలను హరీశ్ రావు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. హరితహారంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటిదాకా 14,864 నర్సరీలను, 19,472 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 13.44 లక్షల ఎకరాల్లో అడవులను పునరుద్ధరించామని తెలిపారు. ఇప్పటివరకు 273 కోట్ల మొక్కలను నాటామన్నారు. సీఎం కేసీఆర్ వంటి నిజమైన పర్యావరణవేత్తే సమగ్ర, స్థిరమైన అభివృద్ధి గురించి ఆలోచిస్తారని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ఏం చేయాలో ప్రపంచానికి తెలంగాణ సగర్వంగా చాటిచెప్పిందని తెలిపారు. తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుందని మంత్రి ట్వీట్ చేశారు.

## శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధర్వంలో పేద ప్రజలకు వస్త్ర దానం....





నెల్లూరు జిల్లా,జూన్ 19,(శుభ తెలంగాణ)శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధర్వంలో నెల్లూరు జిల్లాలోని రాజుపాలెం ఊరు బయట నివసిస్తున్న పేద ప్రజలకు వస్త్ర దానం చేయడం జరిగింది.శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ నవీన్ నాయక్ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా నెల్లూరు జిల్లాలో ప్రతి గురువారం సేవా కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నాము అని ఆయన పేర్కొన్నారు .ముఖ్యంగా పేద ప్రజలకు తమ వంతు సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ బీ ఈ టీ చైర్మన్ నవీన్ నాయక్ మరియు సాయి యాదవ్, దయాకర్, పాల్గొని అక్కడ నివసిస్తున్నటువంటి పేద కుటుంబాలకు వస్త్రాలు అందజేశారు.సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కొంతమేరకు పేదవారికి సహాయం అందించే దిశగా అడుగులు వేయాలని శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ నవీన్ నాయక్ మరియు సాయి యాదవ్, దయాకర్,లు కోరారు.

# రేపటి నుంచి రుతు పవనాలు 25 నుంచి వర్షాలు

- మొదటి పేజి తరువాయి
బిపార్జాయ్ తుఫాన్ కారణంగా రాష్ట్రంలోకి రుతుపవనాలు కాస్త ఆలస్యంగా వస్తున్నాయి. జూన్ 18వ తేదీ వరకు రుతుపవనాల విస్తరణ నెమ్మదిగా సాగింది. రుతుపవనాల ఆలస్యంతో తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో వేడి గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. కరీంనగర్, ములుగు, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, ఆసిఫాబాద్ , మంచిర్యాల, మహబూబ్నగర్ జిల్లాలలో వేడి గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. నైరుతి రుతుపవనాల ఏపీలోని రాయలసీమలోకి ప్రవేశించాయి. ఈ రుతు పవనాలు.. జూన్ 21వ తేదీ బుధవారంమంగళవారం తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్నట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని తాకే రుతు పవనాలు.. రాష్ట్రం మొత్తం విస్తరించటానికి మూడు నుంచి నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంటే జూన్ 23, 24 తేదీల నాటికి రాష్ట్రం మొత్తం విస్తరించటానికి అవకాశం ఉందన్నారు.

# 'తెలంగాణ కొంచెం పచ్చవడ్డది'

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా సర్పంచులతో పాటు రాష్ట్ర ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. హరితహారం 9వ విడత కార్యక్రమాన్ని ఆయన ఓ మొక్క నాటి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో 2013 నుంచి 2023 వరకు273.33 కోట్ల మొక్కలు నాటినట్లు సీఎం కేసీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10,822 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 13,657 ఎకరాల విస్తీర్ణంలో 19,472 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇక 6,298 ఎకరాల విస్తీర్ణంలో 2,011 బృహత్ ప్రకృతి వనాలు, 1,00,691 కిలోమీటర్ల మేర రాష్ట్రం అంతటా రహదారి వనాలు ఏర్పాటు చేశామని కేసీఆర్ వివరించారు.

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు అన్నీ దాదాపు 85 శాతం పూర్తయ్యాయని తెలిపారు. గోదావరి నీళ్లను గండిపేట, హిమాయత్ సాగర్ వరకు తీసుకొస్తామని, రాబోయే కొద్ది రోజుల్లోనే చేవెళ్ల ప్రాంతానికి నీళ్లు అందిస్తామని తెలిపారు.

# వివేకా హత్య కేసు: అవినాశ్ రెడ్డికి సుప్రీం నోటీసులు

- మొదటి పేజి తరువాయి
సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు వాయి దా వేసింది. అవినాశ్ రెడ్డికి, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. సునీతపిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.మే 31న తెలంగాణ హైకోర్టు అవినాశ్ రెడ్డికి మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీతా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 3కి వాయిదా వేసింది. తదుపరి విచారణ కోసం సీజేఐ బెంచ్ ముందు లిస్ట్ చేసింది. గత మంగళవారం అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ను రద్దు కోరుతూ సునీతారెడ్డి వేసిన పిటిషన్.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ ముందు విచారణకు వచ్చింది. సునీతారెడ్డే స్వయంగా వాదనలు వినిపించారు. ఆమెకు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా సహకరించడానికి ధర్మాసనం అనుమతించింది. తన తండ్రి హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి దర్యాప్తుకు సహకరించడం లేదని సుప్రీంకోర్టుకు సునీత తెలిపారు. దర్యాప్తును పూర్తి చేయడానికి సీబీఐ కస్టోడియల్ ఇంటరాగేషన్ కోరుతోందని, ముందస్తు బెయిల్ రావడంతో ఆయన్ను సీబీఐ కస్టడీలో విచారించలేకపోతోందని ఆమె పేర్కొన్నారు.

## బ్రిటన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది కాల్చివేత

బ్రిటన్‌లో తాజాగా జరిగిన కాల్పుల్లో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జార్ మరణించాడు. పలు భారత వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న నిజ్జార్‌ను కేంద్ర ప్రభుత్వం గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 40 మంది ఉగ్రవాదుల జాబితాలోనూ నిజ్జార్ ఉన్నాడు. పంజాబ్‌లో ఓ హిందూ అర్చకుడి హత్యకు కుట్ర పన్నిన నిజ్జార్ ఆచూకీ కోసం 2022లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రూ.10 లక్షల రివార్డు ప్రకటించింది. నిజ్జర్ కెనడాలో ఉంటాడు. అతడి ఆధ్వర్యంలోని ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ పంజాబ్ అర్చకుడి హత్యకు కుట్ర పన్నింది.

# అవే లేకపోతే నేను చచ్చిపోయే వాడిని

- మొదటి పేజి తరువాయి
హైదరాబాద్ :గతంలో తాను మలేరియా బారిన పడిన ఘటనపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆధునిక ఔషధాలు కలిగి ఉండడం నేటి ప్రపంచం చేసుకున్న గొప్ప అదృష్టమని చెప్పిన ఆయన.. అవే తనను మలేరియా నుంచి రక్షించాయని చెప్పారు. ఔషధ కంపెనీలపై ఓ వ్యక్తి చేసిన ట్వీట్ కు మస్క్ బదులిచ్చారు. "నిజం చెప్పాలంటే.. ఆధునిక ఔషధాలు కలిగి ఉండడం మన అదృష్టం. క్లోరోక్విన్, డాక్సీసైక్లిన్ ఇచ్చి ఉండకపోతే నేను మలేరియా వల్ల మరణించి ఉండేవాణ్ని. అయినప్పటికీ ఔషధాలను పవిత్రంగా భావించడానికి బదులు వాటిని మనం ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉండాలి. శాస్త్ర విజ్ఞాన పునాదులే ప్రశ్నించడంపై ఉన్నాయి. తద్వారా వాస్తవానికి చేరువయ్యే ప్రయత్నం చేయాలి" అని మస్క్ రాసుకొచ్చారు. దీనికి ఆయన తల్లి మే మస్క్ స్పందిస్తూ.. "నీకు మలేరియా సోకడం నాకు స్పష్టంగా గుర్తుంది. ఆ సమయంలో అపస్మారక స్థితిలోకి వెళ్లావు. కొన్ని రోజుల పాటు వణికిపోయావు. నీ శరీరంలోకి అనేక ట్యూబులను అమర్చారు. అది చాలా భయంకరమైన కాలం. ఆధునిక ఔషధాలే నిన్ను రక్షించాయి" అని ట్వీట్ చేశారు.

# భారత విమానయాన చరిత్రలో ఇండిగో అతిపెద్ద డీల్

- మొదటి పేజి తరువాయి
విమానయాన చరిత్రలో ఇప్పటి వరకు అతిపెద్ద డీల్. ఇప్పుడు ఇండిగో దీనిని అధిగమించింది. ఇండిగో ప్రస్తుతం 300 విమానాలను నిర్వహిస్తోంది. ఇదివరకు 480 ఆర్డర్ పెట్టగా, ఇవి డెలివరీ కావాల్సి ఉంది. ఈ క్రమంలో 2030 - 35 కాలంలో డెలివరీ కోసం మరో 500 విమానాలను ఆర్డర్ పెట్టింది. అంటే రానున్న దశాబ్ద కాలంలో ఇండిగో ఆర్డర్ వెయ్యి విమానాల వరకు ఉంది. ఈ మేరకు కంపెనీ ప్రకటన చేసింది.తాజాగా ఆర్డర్ పెట్టిన విమానాల్లో ఏ320 నియో, ఏ321 నియో, ఏ321 ఎక్సఎల్ఆర్ విమానాలు ఉన్నాయి. ఈ డీల్ కు సంబంధించిన ఆర్థిక వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఈ డీల్ విలువ 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. దేశీయ విమానయాన రంగంలో ఇండిగో వాటా 56 శాతంగా ఉంది.

## ఈనెల 26 నుంచి రైతుబంధు

- మొదటి పేజి తరువాయి
నిర్ణయించారు. ఈ పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతుబంధు సాయం అందించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. అయితే ప్రభుత్వ ప్రకటనతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో సీఎం కేసీఆర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రుతుపవనాలు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో.. రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సరఫరాకు ముందస్తు చర్యల కోసం అధికారులతో చర్చించారు.

## పాదయాత్ర అంటే పాదాల మీద నడిచే యాత్ర

- మొదటి పేజి తరువాయి
రేవంత్ రెడ్డి చెప్పారు. భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారని, యాత్ర మొదలు పెట్టిన నాటి నుంచి ఏ ఒక్క రోజు కూడా వాహనం ఎక్కలేదని వివరించారు. పాదాల మీద నడిచేది పాద యాత్ర కాబట్టి అంటూ నవ్వడంతో చుట్టూ ఉన్నవారు కూడా నవ్వాపుకోలేక పోయారు.

**షర్మిల ఏమన్నారంటే..**

తెలంగాణలో పాదయాత్ర చేపట్టిన షర్మిల.. ఓ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చీఫ్ రేవంత్ రెడ్డి చేస్తున్నది అసలు పాదయాత్రే కాదని ఆరోపించారు. పాదయాత్ర అంటే.. పాదాల మీద నడిచే యాత్ర అంటూ నిర్వచించారు. తాను రోజుల తరబడి ఇంటికి, కుటుంబానికి దూరంగా ఉంటూ వాహనాలు ఎక్కకుండా పాదాల మీద నడుస్తూ యాత్ర చేస్తున్నానని చెప్పుకొచ్చారు.

# బక్రీద్‌కు ఆవులు, దూడలను కోస్తే ఊరుకోం

- మొదటి పేజి తరువాయి
వాటిని హింసించకూడదని ఆయన గుర్తు చేశారు. మేకలు, గొర్రెలు కోసుకొని బక్రీద్ చేసుకుంటే మాకెలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ మేరకు రాజా సింగ్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర డీజీపీకి లేఖ కూడా రాశారు. ఈనెల 27న బక్రీద్ జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆవులు, దూడల రక్షణకు చర్యలు చేపట్టలేదన్నారు. కనీసం చెక్ పోస్ట్ లను కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వానికి చేతకాకపోతే ఆవులు, దూడలను రక్షించుకునేందుకు తామే

# తొర్రూరు లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రాహుల్ యువసేన మండల అధ్యక్షుడు రాయిపెల్లి రాజు ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్ర నేత, రాబోయే రోజుల్లో కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అంతరం టపాసులు కాల్చి కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అనుమండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశములో విద్వేషపూరిత వాతావరణ ఉన్న సందర్భంగా దేశం లో అన్ని మతాలు, అన్ని వర్గాలను ఓకే తాటిపైకి తెచ్చి దేశాన్ని ముందుకు నడిపించడం కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తూ అన్ని వర్గాల బాధలను తెలుసుకుంటూ యాత్ర చేయడం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తేవడానికి ఆయన చేసిన కృషి ఫలితమే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దృఢ సంకల్పం కలిగిన రాహుల్ గాంధీ రాబోయే భారత ప్రధాని అని,అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్,తూనం శ్రావణ్ కుమార్, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, సుంచు సంతోష్, మొగుళ్ల లింగన్న గౌడ్, బోలగాని శ్రీనివాస్, భూపతి క్రాంతి, రాజేష్ యాదవ్, వీరమ్మనేని రాజు, అన్వేష్ గౌడ్ పంజాల మురళి గౌడ్, సురేష్, యాకయ్య,గణేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# యడ్లపాడు ఎంఈవో - 2 గా ఎన్. అరుణకుమారి బాధ్యతలు స్వీకరణ



**శుభ తెలంగాణ :**యడ్లపాడు మండల విద్య వనరుల కేంద్రానికి ఎంఈవో -2 ఎన్ అరుణ కుమారి నియామకం అయినట్లు యడ్లపాడు మండలం విద్యాశాఖ ఇన్చార్జి అధికారి ఐ ఆంజనేయులు తెలిపారు. ఇటీవల డీఈవో కార్యాలయంలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి జెడ్పీహైస్కూల్లో హెచ్ఎంగా పనిచేస్తున్న ఎన్. అరుణకుమారి ఎంఈవో %- 2 నియామకం అయ్యారు. సోమవారం ఆమె ఎడ్లపాడు మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో అరుణ్ కుమారి చిలకలూరిపేట పట్టణంలోని శారద హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేశారు. మండలంలోని ఎంఈఓ లో ఒకరు కార్యాలయం విధులను, మరోకరు పర్యవేక్షణ పనుల్ని చూసుకోనున్నారు.

# 20వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు.



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్లో ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని నిరుపేదలు, కూలీలకు అన్న క్యాంటీన్ వరంగా మారింది. క్యాంటీన్ ద్వారా రూ.2కే నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేసేందుకు దాతలు ముందుకొస్తున్నారు. 20వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 500 మందికి భోజన వసతి కల్పించారు. అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, 25వ వార్డు పార్టీ అధ్యక్షులు మిద్దెల పూర్ణాసింగ్, ముత్యాల శ్రీనివాసరావు, బోనం సుబ్బారావు, బోనం శ్రీనివాసరావు, 20వ వార్డుకు చెందిన శ్రీనివాసరావు, 19వ వార్డుకు చెందిన బేరింగ్ నాగూర్, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

**శుభ తెలంగాణ ::**నాదెండ్ల మండలం మండల విద్య శాఖ అధికారి ఎంఈఓ- 2 గా ఈ. కృష్ణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన చిలకలూరిపేట పట్టణంలోని శారద హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయుడి (హెచ్ఎం) గా పని చేశారు.
ఈ.కృష్ణ రెడ్డి నీ నాదెండ్ల మండల ఎంఈఓ2 గా నియమించడం జరిగినది. ఈ మేరకు ఆయన సోమవారం నాదెండ్ల మండల ఎడ్యుకేషన్ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు.



# హరితహారం దేశానికి మనుగడ.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ మనుగడకు అడవులే జీవనాధారమని తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ అన్నారు.దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా హరిత దినోత్సవ కార్యక్రమంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు అడవులే జీవనాధారమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం 9 వసంతాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరం హరిత దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారం పథకానికి తొమ్మిదేళ్ల క్రిందట శ్రీకారం చుట్టారన్నారు.
అద్భుతంగా హరితహారం ముందుకు సాగుతుందని తెలిపారు హరితహారంతో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అడవులను రక్షించాలనే ఉద్దేశ్యంతో అద్భుతంగా చెట్లను నాటాలని పేర్కొన్నారు. తెలంగాణ రాక ముందు 24 శాతం మొక్కలు విస్తీర్ణం ఉంటే 9 సంవత్సరాల కాలంలో 9 శాతం విస్తీర్ణం పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొక్కల సంరక్షణకు చర్యలు చేపడుతూ వాటిని బాధ్యతగా పెంచాలని అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో అడవులు అద్భుతంగా పెరిగాయి. చెట్లతో పచ్చని ఆకులతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంచాలని ప్రభుత్వం ఆదేశించిందని వాటిని ప్రతి ఒక్కరు బాధ్యతగా పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంపీటీసీ 2 నూకల రాధిక సురేందర్, కార్యదర్శి బీమా నాయక్,
వార్డు మెంబర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,మరియు తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి కస్తూర్బా పాఠశాలలో ఘనంగా హరితహార దినోత్సవం



**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ వీరమని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు అధ్యాపకులు పెద్ద ఎత్తున పాఠశాలలో చుట్టూ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జంమ్గి బి ఎంపిటిసి రుక్మిణి బాయి అంబాజీ, పంచాయతీ కార్యదర్శి సుభాష్, మహిళా సమైక్య అధ్యక్షురాలు మహానంద, రసోల్ సర్పంచ్ సాయిలు , ఐకెపిసిసి కల్లప్ప పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.


# కుసుమ జగదీష్ కు తొర్రూరు మండల, యువజన పద్మశాలీల ఘన నివాళి



**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, పద్మశాలి ముద్దుబిడ్డ స్వ. కుసుమ జగదీష్ గారి స్వగృహం మల్లంపల్లిలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూూూూ% జిల్లా ప్రధానకార్యదర్శి బుదారపు శ్రీనివాస్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, మండల పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెండెం ప్రేమ్ కుమార్, పద్మాశాలి నాయకులు పెగుడ హరిబాబు గారు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మార్కెంటిట్ నిర్మించొద్దు......

## దేవరకొండ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఎర్ర కృష్ణ జాంభవ్....



**దేవరకొండ, జూన్ 19, (శుభ తెలంగాణ)** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మార్కెట్ నిర్మించొద్దని దేవరకొండ ఆర్డీవో కార్యాలయ అధికారి ఎండి అయూబ్ కు మరియు దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిఎస్పి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్, అధ్యక్షులు రమేష్ నాయక్ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ కళాశాలకు చాలా చరిత్ర కలిగిన కళాశాల అని,ఈ కళాశాలలో చదివిన ఎంతో మంది చాలా ఉన్నతమైన ఉద్యోగలు,రాజకీయ నాయకులు, మరియు ఎంతో మంది మేధావులను తయారు చేసిన ఘనత ఈ కళాశాలకు ఉంది అని తెలిపారు.అదేవిదంగా దేవరకొండ పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతంలో నిత్యం ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తూ,వ్యాయామం,రన్నింగ్,మరియు భవిష్యత్ లో కళాశాల నూతన భవనాలు, విద్యార్థులకు సరిపడా రూములు ఉండాల్సిన అవసరం ఉంది.కావున స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులు కళాశాల అవరణాన్ని కాపాడాలని కోరుతున్నాను.మార్కెట్ ను ఏర్పాటు చెయ్యడం వల్ల విపరీతమైన కాలుష్యం, ట్రాఫిక్ జాం, మరియు నిత్యం విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని,దేవరకొండ పట్టణం మొత్తం దీని ప్రభావం ఉంటదని అన్నారు.ఇలాంటి మార్కెట్ ను ఊరు చివరన ఏర్పాటు చెయ్యాలని కోరారు.మార్కెట్ ను నిర్మించాలని కోరుకుంటున్న నాయకులకు తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సందర్బంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బీఎస్పీ నాయకులు గొట్టే శ్రీరాములు, రావులపల్లి ఆంజనేయులు, ఆంజనేయులు యాదవ్, అరుణ్, పుష్పలత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

- స్థానిక సర్పంచి డోనికన జ్యోతి శ్రీనివాస్
- ఉపసర్పంచి గంజి గోవర్ధన్, గొల్లపల్లి ప్రభాకర్
- కేక్ కట్ చేస్తున్న స్థానిక సర్పంచి కాంగ్రెస్ శ్రేణులు



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, ఆధ్వర్యంలో..పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ స్థానిక సర్పంచ్ డోనికేని జ్యోతి,శ్రీనివాస్,ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్,కో ఆపరటివ్ సొసైటీ డైరెక్టర్లు మద్దెల సమ్మయ్య,బెల్లీ నరసయ్య,గ్రామ వార్డ్ సభ్యులు ఆవుల ఉప్పలయ్య,పోతరాజు సుమలత,మద్దెల జయమ్మ,అరేపల్లి శ్రీను, ఎన్రోల్మెంట్ సభ్యులు గాజుల సంజీవ,నర్సింగ అశోక్,విద్యా కమిటీ చైర్మన్ బంధు రాములు, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు ఆవుల వెంకన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంద కృష్ణ,మిషిని అశోక్, డోనికని మల్లయ్య,సంద యాకయ్య, రామగిరి సంతోష్,గ్రామ పార్టీ సోషల్ మీడియా సభ్యులు,యువజన కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొనడం.

# స్థానిక ఎస్సై చేతుల మీదుగా బాధితునికి ఫోన్ అప్పగింత

ఫోన్ అప్పగిస్తున్న స్థానిక ఎస్సై




**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** నెల్లికుదురు మండలంలోని మదన తుర్తి గ్రామానికి చెందిన గుండేపాక మధు, నెల్లికుదురు నుండి మదనతుర్తీ లోని తన ఇంటికి మోటార్ సైకిల్ పై వెళుతుండగా సెల్ ఫోన్ తన జేబులో నుండి కింద పడిపోగా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ కి వచ్చి ధరకఖాస్తు ఇవ్వగా సిఈఐ ఆర్ పోర్టల్ లో కానిస్టేబుల్ సోమలింగం, నమోదు చేయగా అట్టి ఫోన్ దొరికిన వ్యక్తిని గుర్తించి నెల్లికుదురు స్థానిక ఎస్సై కె.క్రాంతి కిరణ్,చేతుల మీదుగా బాధితుడికి అతని ఫోన్ అప్పగించడం జరిగింది.

# విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడుపుతాం...

## హయత్ నగర్ డిపో 1 మేనేజర్ రఘు...



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**గత పది సంవత్సరాల లాగానే ఈ సంవత్సరం కూడా స్కూల్, కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతాము అని హయత్ నగర్ 1 డిపో మేనేజర్ రఘు తెలిపారు. సోమవారం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక బస్సుల కోసం అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాల సందర్శించి వారితో మాట్లాడి కళాశాల సమయంకు అనుగుణంగా బస్సులు నడుపుతామని విద్యార్థినీ, విద్యార్థులకు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేయరాదు అని తెలిపారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
20 జూన్ 2023
www.subhatelangana.in



# భావితరాలకు భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ, సుస్థిర అభివృద్దే లక్ష్యం...

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి...



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కామినేని ఫ్లైవర్ కింద ఉన్న ఆక్సిజన్ పార్క్ నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు రక్షించడం పర్యావరణపరంగా సుస్థిర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి రూపకల్పన చేశారని అధికారులు తెలిపారు. పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగవుతున్నాయి అన్నారు. వాతావరణం లో మార్పులు వచ్చి వర్షపాతం తగ్గిపోతుందని 2015లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తెలంగాణ హరితహారం కార్యక్రమం శ్రీకారం చుట్టిందని వివరించారు తెలంగాణలో అటవీశాఖ విస్తీర్ణం 24 శాతం నుంచి 34 శాతానికి పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2017 - 16 లో తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేసింది ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రజలను రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు నడుస్తుంది. హరితహారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2003 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. చైనా బ్రెజిల్ తర్వాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మానవ ప్రయత్నంగా ఖ్యాతికెక్కిందని అన్నారు. ఈ కార్యక్రమం చేపట్టడంతో పర్యావరణ సమతుల్యం కాపాడుకోవడంతో పాటు జీవనోపాధి కల్పన, మంచి వర్షపాతం నమోదవుతుంది. మొక్కలకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం కేటా హరితహారం చేపడుతుంది. రోజుకు ఓజోన్ పొర పల్చబడుతుంది, కాబట్టి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. సూర్యుని నుండి అల్ట్రా కిరణాలు మానవ వారి మీద పడితే మానవాళి ప్రశ్నార్థకం అవుతుంది. మనం సాధ్యమైనంత వరకు పర్యావరణాన్ని రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక అత్యున్నత ఆక్సిజన్ పార్కును నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పార్కు ముఖ్య ఉద్దేశం పూర్తిగా ఆక్సిజన్ ఉత్పత్తి చేసే పార్కు మన ఇంట్లో కన్నా ఎక్కువ ఆక్సిజన్ ఇక్కడ లభిస్తుంది. ప్రపంచ దేశాలు మొత్తం కొన్ని ఆక్సిజన్ ను ఉత్పత్తి చేసే కొన్ని మొక్కలను నాసా వారు కనిపెట్టడం జరిగింది. నాసా, ఢిల్లీ, ఐఐటి వారు గుర్తించిన ఆక్సిజన్ ఉత్పత్తి చేసే 26 రకాల మొక్కలను మొత్తం దాదాపు 36వేల మొక్కలు కామినేని హాస్పిటల్ ఫ్లైవర్ కింద నాటడం జరుగుతుందన్నారు. పార్కుకు ఇరువైపులా జాలి ఏర్పాటు చేసి ఆక్సిజన్ ఇచ్చే మొక్కలు ర్యాలీల మీద పాకే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనివల్ల పార్కు పచ్చదనంతో ఒక కొత్తదనాన్ని సంతరించుకుంటుంది. పార్కు లోపల మొత్తం నాసా గుర్తించిన ఆక్సిజన్ మొక్కలు నాటడం వల్ల మొక్కలు బయట ఉన్న కార్బన్ డయాక్సైడ్ పీల్చుకొని ఆక్సిజన్ ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అస్తమా దగ్గు ఉన్నవారు ఈ పార్క్ లో వాకింగ్ చేయడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు మారుతి దివాకర్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, కర్మన్ఘట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జెక్కిడి మల్లారెడ్డి, లింగాల రాహుల్ గౌడ్, రాజిరెడ్డి, నాయకులు కుంట్లరు వెంకటేష్ గౌడ్, రఘుమారెడ్డి, కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేష్, టంగుటూరి ాగరాజు, జగదీష్ యాదవ్, జెక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర, యాదగిరి, అశోక్, మల్లెపాక యాదగిరి, ఇటికాల యాదగిరి, గాలయ్య, యాసిన్, రమేష్, విజయ, భాస్కర్ రెడ్డి, రవి, ఆనంద్, జైపాల్, మహిళా అధ్యక్షురాలు శ్వేతారెడ్డి, రోజారెడ్డి, రంగేశ్వరి, అధికారులు డిడి రాజకుమార్, మేనేజర్ మేధ,పలువురు అధికారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

వానమ్మా ,వానమ్మా ఒకసారి రావా....మహిళలు గ్రామ దేవతలకు జలాభిషేకం,పూజలు





**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కొత్తపేట,గంధంపల్లి, వివిధ గ్రామపంచాయతీ పరిధిలో వర్షాలు పడాలని సోమవారం గ్రామ దేవతలయిన బొడ్రాయికి, ముత్యాలమ్మ తల్లికి మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి బిందెలతో నీటిని జలాభిషేకం చేశారు. మరి కొంత మంది మహిళలు రోకలి బండ మధ్యలో వేప కొమ్మలను కట్టి నీటితో అభిషేకము చేసి వరుణ దేవుడు కరుణించి సకాలంలో వానలు పడాలని దేవతలను ప్రార్దించారు. ఈ కార్యక్రమంలోతాలూరివాణి, నాగళ్ళ సువర్ణ, నాగళ్ళ మణి, కొమ్మూరి లక్ష్మి, ఆళ్ల లక్ష్మి, అన్నంగి కమల,సంద్ర స్వప్న, జోగుపర్తి మనోజ, ఆల్ల కస్తూరి అమ్మ, ఆళ్ల నరసమ్మ, కొమ్మూరి పద్మ, కొమ్మూరి మాలతి, పార్వతి, గుర్రం భద్రమ్మ, పున్నం ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు

# కంగ్టి లో వెలుగాని వీధిలైట్ల



**శుభ తెలంగాణ :** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని పలు కాలనీలోని వీధిలైట్ల సమస్య పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి(%ణ=ా%) నగేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ కంగ్టి మండల కార్యదర్శి దాస్ మాట్లాడుతూ గ్రామంలోని వివిధ కాలనీలో స్ట్రీట్ లైట్లు వెలగడం లేదు ఆయా కాలనీలో ప్రతిరోజు చీకటితో రోజులు గడుస్తున్న పట్టించుకునే వారు లేరని అన్నారు. ఈ విషయమై కంగ్టి గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురాగా వెంటనే బల్బులు పెట్టించి సమస్య పరిష్కరిస్తామని చెప్పి వారం రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కావట్లేదని అన్నారు...ఈ సమస్యను జిల్లా రెవెన్యూ అధికారి(%ణ=ా%) నగేష్ గారి దృష్టికి తీసుకెళ్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి దాస్, కమిటీ సభ్యులు సంజీవ్, తుకారం,తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులు చేతివృత్తుల పథకంలోకి ఆర్ఎంపీలను చేర్చాలి.

ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ చాగంటి భీముడు.



**శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలో ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ చాగంటి భీముడు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తులు చేతివృత్తుల వారికి ప్రకటించిన లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పథకంలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్.ఎం.పి పియంపీ కులవృత్తుల చేతివృత్తుల పథకంలోకి చేర్చాలని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ చాగంటి భీముడు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో దాదాపు ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు వెనుకబడిన వర్గాలకు చెందిన వారే గ్రామీణ వైద్యులే ఎక్కువగా ఉన్నారు. అదేవిధంగా గ్రామీణ వైద్యులలో చాలా పేదవారు గడ్డు పరిస్థితిలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్ఎంపి పి.ఎం.పి లను ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చెప్పి ఇప్పటివరకు కూడా అమలు చేయలేదని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ చాగంటి భీముడు అన్నారు. 5 సంవత్సరాలు కా వస్తున్న ఆర్ఎంపీల కోరికలు తీర్చలేదు ఆర్ఎంపి పిఎంపీలకు గ్రామీణ ప్రాంతాలలో ఆదరణ తగ్గుతుండడంతో చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోకుండా పట్టణాలలో క్వాలిఫై వైద్యుల వద్ద శిక్షణ పొంది గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి వెల్లబోసుకుంటున్నారు. అన్నారు ప్రతి గ్రామీణ వైద్యునికి ఈ పథకం ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆర్థికంగా నిలదుక్కోవడానికి ప్రభుత్వం సహాయం చేయాలని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ చాగంటి భీముడు కోరారు.



**శుభ తెలంగాణ ::**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం డోర్నకల్ మండలం బొడ్రాయి తండా గ్రామపంచాయతీ లో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన సర్పంచ్ గమ్మిరాజు అంగన్వాడి టీచర్లు గ్రామ కార్యదర్శి సిబ్బంది గ్రామ మహిళలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో జయబేరి.

- ఐఐటి-జేఈఈ అడ్వాన్సుడ్ ఆల్ ఇండియా ఎస్టి కేటగిరిలో.
- 26,ర్యాంక్ 438 వ ర్యాంకులు సాధించిన గూడూరు విద్యార్థులు.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** కటిక పేదరిక కుటుంబంలో పుట్టి తల్లి పడుతున్న కష్టాలను కళ్ళారా చూసి తండ్రి కోల్పోయిన బాధను దిగమింగుకొని పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక ఆయుధంగా ఉంటుందని నమ్మి ఇష్టంతో కష్టపడి నిన్న వెలువడిన ఫలితాలలో %××-జీజుజు% అడ్వాన్సుడ్ లో ఆల్ ఇండియా ఎస్టి కేటగిరి 26వ ర్యాంకు సాధించి గూడూరు మండల పేరును జాతీయస్థాయిలో నిలిచే విధంగా జాటోతు. శశివర్ధన్ నిలిచాడు. గూడూరు మండలం సీతానాగారం గ్రామ శివారు ఆదివారంపేట తండా కు చెందిన తల్లి జాటోతు. సుగుణ కు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. నా కొడుకు 26 వ ర్యాంకు సాధించడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందని తల్లి ఆనందంతో పరవశించింది. శశివర్ధన్ కు ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఒకరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ ఒక పేదరికంలో పుట్టి చదువును ఆయుధంగా ఉపయోగించుకొని జాతీయస్థాయిలో ఎస్టి కేటగిరిలో 26 వ ర్యాంకు, మరియు ఏపూరు గ్రామానికి చెందిన ధారావత్ శివాజీకి 438 వ ర్యాంకు సాధించడం ఎంతో గర్వంగా ఉందని వీరిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఎంతోమంది విద్యార్థులు ప్రేరణ పొందుతారని, భవిష్యత్తులో మా నుండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భానోతు లక్ష్మణ్,నునావతు వీరన్న , జాటోత్ వివేకానంద్ కుమార్, ప్రశాంత్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్పొరేటర్లు జలమండలి కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం...

కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి...



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ జలమండలి కార్యాలయం వద్ద మంచినీటి సరఫరా కొరకు బైఠాయించిన బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు కోంతం నవ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత నాలుగు ఐదు రోజులుగా పలు కాలనీలలో మంచి నీరు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనీసం మంచినీటి ట్యాంకర్ల సహాయ చర్యలు కూడా నిర్వహించట్లేదని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో సోమవారం కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ జలమండలి కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, జిల్లా అధికార ప్రతినిధి శరత్ కుమార్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఎల్బీనగర్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ శర్మ, వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకటరెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు పివిబిడి శర్మ, యాదగిరి, పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్, జైపాల్ రెడ్డి,శ్రీధర్ రావు,మహేందర్ రెడ్డి, రవిశంకర్, సుధీర్, వినోద్ కుమార్, పవన్ రెడ్డి, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, భార్గవ్, సందీప్, వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి

**ధర్మసాగర్ శుభ తెలంగాణ :**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలో ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమం లో భాగంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ధర్మసాగర్ గ్రామంలో పర్యటించారు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఉచిత కరెంటు. రైతు బంధు. రైతు బీమా. లాంటి గొప్ప పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అనేక పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి





**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మండల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య ప్రయివేట్ స్కూల్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎరుపుల తరంగ్. మద్దెల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని అన్నారు... అదే విధంగ సిద్దిపేట జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారు, అనేక కార్పొరేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్లు చేస్తూ, తల్లిదండ్రులను పీడిస్తూ పాఠశాలలు నడుపుతున్నారని, జిల్లాలో తగు అనుమతులు లేకుండా విద్యాసంస్థలు పదుల సంఖ్యలో బ్రాంచీలు ప్రారంభిస్తున్నారని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అక్షరాలు నేర్పే విద్యాసంస్థలను,అక్షరాలు అమ్మే దుకాణాలు గా మార్చేస్తున్నారనీ అన్నారు. యూనిఫారం,షూస్,టై,బుక్స్,స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారనీ,బుక్స్, యూనిఫాం పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారనీ,జిల్లా అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ అన్నారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుమంత్ నాయకులు లక్ష్మణ్. మనోహర్,సోహెబ్, వర్షిత్,నాని,విక్కీ, శివ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com